**గేట్వే బైబిల్ అకాడమీ 15 ఏప్రిల్ 2015**

**5వ వారం - క్రైస్తవ నాయకత్వం - 'దైవిక స్వభావం' (మొదటి భాగం)**

**పరిచయం**: క్రైస్తవ నాయకత్వం అనే ఈ పాఠ్యాంశంలో అనేక స్థాయిలు గురించి ఇంత వరుకు పరిశీలిస్తూ ఉన్నాం, అందులో, 'పిలుపు' తో పాటు 'దైవిక స్వభావం' కూడా మూలాధారమైనది. 'పిలుపు' లేకుండా నీవు అభివృద్ధి చెందలేవు. కాని 'దైవిక స్వభావం' అనే కీలక లక్షణం లేకపోతే, నీ నాయకత్వం మొదలవకముందే ముగించబడుతుంది. ఈ వారం, క్రైస్తవ నాయకత్వంలో 'దైవిక స్వభావం' గురించిన ప్రధానమైన సూత్రాలను గురించి ఆలోచన చేద్దాం. వచ్చే రెండు వారాలు 'దైవిక స్వభావం' యొక్క వివరాలను చూద్దాం.

నీవు నాయకత్వంలో ఏ స్థాయిలో ఉన్నప్పటికీ, ప్రజలు నిన్ను నమ్మగలిగి వుండాలి. 'దైవిక స్వభావం' పై నమ్మకం అనేది ఆధారపడి వుంది. నమ్మకం, క్రైస్తవత్వానికి కేంద్ర నివాసం వంటిది. పరిశుద్ధ గ్రంధం నిజమని నమ్మడానికి మనకి ఎన్నో మంచి కారణాలు ఉన్నాయి గనుక, అది దేవుని వాక్యం అని మనం నమ్ముతున్నాం. ఎన్నో ఆమోదయోగ్యమైన కారణాలు ఉన్నాయి. కాబట్టి, యేసు క్రీస్తును, మన ప్రభువుగా, రక్షకునిగా నమ్ముతున్నాం ఎందుకంటే ' యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు ' (యోహాను 14:6) అని వ్రాయబడి వుంది. నమ్మకాన్ని 'దైవిక స్వభావం' ప్రతిబింబిస్తుంది. ముందుగా 'వైఖరి' తో మొదలుబెడదాం 'క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి'. ఫిలిప్పీయులకు 2:5

లౌకిక ప్రపంచంలో ఈ సంగతి ప్రతిధ్వనిస్తుంది. Sir Richard Branson's Virgin Group సరైన వైఖరి, ప్రవర్తన ఉన్న వారిని పనిలోనికి తీసుకొని, ఉపాధి కల్పించడంలో సమర్ధత కలిగిన సంస్థ. నైపుణ్యాలు, సామర్ధ్యాలు నేర్చుకుంటే వస్తాయి కాని సరైన వైఖరి నేర్చుకుంటే వచ్చేది కాదని వారి ఉద్దేశ్యం. అర్హతలు, డిగ్రీలు, ఆకట్టుకునే విద్యార్హతల సారాంశ పత్రము, సామర్ధ్యాలు, అనుభవాలు మీద దృష్టి పెడితే అది ప్రమాదకరం, ఎందుకంటే ఇవన్నీ ఉన్నప్పటికీ, సరైన వైఖరి కనుక లేకపోతే ఆ జట్టుకు నష్టం కలుగుతుంది.

సరైన వైఖరికి మరియు నమ్మకమునకు చాలా దగ్గర సంబంధం ఉంది. James Hudson Taylor అనే ప్రసిద్ధ మిషనరీ, క్రైస్తవత్వాన్ని Barnsley నుండి China కు తీసుకురావడానికి, సరైన వైఖరి లేని తన సహోద్యోగితో ఎంతో పోరాటాన్ని అనుభవించాడు. Hudson Taylor, ఆది మిషనరీ జట్టుతో కలిసి పనిచేయుటకు, కొంతమందిని పనిలోనికి తీసుకున్నాడు. కాని చైనా లో వేరే సంస్కృతి, వాతావరణం వుండటం వలన, ఆ జట్టులోని ఒక వ్యక్తి, Hudson Taylor, జట్టుయొక్క ముఖ్య సిద్ధాంతాలకు అవిధేయత చూపుతున్నారని శోధించడం మొదలు పెట్టాడు ఉదాహరణ: Chinese వస్త్రధారణ.

ఈ చెడు వైఖరి వల్ల జట్టులో పదవులు మొదలయ్యి, వేర్వేరు గుంపులుగా చీలిపోవడం జరిగింది. అసత్య పుకార్లు Hudson Taylor కు వ్యతిరేకంగా రావడం మొదలయ్యాయి. మనుష్యులు మధ్య నమ్మకాలు విచ్చిన్నమయ్యాయి. తాను చేయవలసిన పని మొదలవకుండానే ముగిసిపోతుందేమో అనే భయం కలిగించే తీవ్రమైన సమస్యను Hudson Taylor ఏ విధంగా పరిష్కరించారు అనేది తన జీవిత చరిత్ర లో చదవడం ఎంతో మనోహరమైనది. దాదాపు ఏ

లోపము లేని దైవికమైన విధానంలో ఆయన స్పందించారు. చివరికి ఎవరు ఒక బలమైన సమగ్రత కలిగిన వ్యక్తి గా మరియు ఎంతో నమ్మదగ్గ నాయకునిగా సాక్ష్యం పొందారు? ఊహించండి. ఎవరో కాదు Hudson Taylor. China Inland Mission బలపడుతూ వచ్చింది. దైవికమైన వైఖరి ఉన్న వాళ్ళనే ప్రజలు నమ్మగలరు మరియు అలాంటి వారినే వెంబడించగలరు అనేది పునాది వంటిది. యేసుక్రీస్తు ప్రభువు దీనిలో శ్రేష్టమైన, ఉన్నతమైన ఉదాహరణ.

Jeff Grout , నాయకత్వం గురించి తన పుస్తకంలో వ్రాస్తూ, 'సాధారణంగా ప్రజలు , వాళ్ళ నాయకులు ఏమి చెబితే అది చేస్తారు, ఎందుకంటే అది ఒక మంచి ఆలోచన అని వారి ఉద్దేశ్యం, లేక అది చేయడం వారికి ప్రయోజనకరంగా ఉంది కాబట్టి, లేక వారి నాయకుడు సరైన నిర్ణయం తీసుకుంటారు అనే నమ్మకం ఉన్నది కాబట్టి . ప్రజలు వారి నాయకుని ఆలోచనలు వినడం, వారిని వెంబడించడం చేయాలంటే, ఆ నాయకునికి విశ్వసనీయత ఉండాలి. ఒక్కసారి ఆ విశ్వసనీయత పోయినా లేక దెబ్బతిన్న, ఆ నాయకునిపై ప్రజలకు నమ్మకం పోయి , నిర్ణయం తీసుకునే ఆ సామర్ధ్యాన్ని , దాని నాణ్యతను సందేహించడం మొదలయ్యి , పూర్తిగా దూరమైపోతారు.

ఈ పై ఉదాహరణ నమ్మకం మరియు విశ్వాసనీయతలను వృద్ధి చేసుకొనుట అనే అంశాన్ని ప్రవేశపెట్టింది. క్రీస్తును వెంబడించే ప్రతీ వ్యక్తికి నిజాయితి అనేది చాల ప్రాముఖ్యమైన లక్షణం. పది ఆజ్ఞలలో , ఒక ఆజ్ఞ ఈ విధంగా ఉంటుంది , 'నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.' నిర్గామకాండము 20:16. నూతన నిభందనలో తీతుకు వ్రాసిన పత్రికలో, ఏ విధంగా రక్షణ నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమై ఉన్నదో , ఆ నిత్యజీవమును అబద్ధమాడ నేరని దేవుడు అనాది కాలమందే వాగ్ధానము చేసెను (తీతుకు 1:2) అని మనం చదువుతాము.

ఈ అంశంలో క్రైస్తవ నాయకుడు ఓడిపోవడం చాల దురదృష్టకరమైనది. ఎందుకంటే అది నమ్మకాన్ని బలహీనపరుస్తుంది. ఆశక్తికరంగా, Grout సైనికులకు నిజాయితి అనే అంశం ఎంత ప్రాముఖ్యమైనదో తన పుస్తకంలో వివరించారు. ఎందుకు? సైనికులకు, సత్యం ఎంత రుచి లేనిదైనా వారికి తెలియపరచబడాలి, లేకపోతే వారి నాయకులను వారు ఎలా నమ్ముతారు? ఒక పోరాటంలో, సైనికులనుండి ఏమి ఆశించబడుతుందో వారికి తెలిసే ఉండాలి మరియు వారి జీవితాలను ఎందుకు పణంగా పెట్టాలో తెలిసి ఉండాలి. కనుక నిజాయితి అనే అంశంలో సైనిక నాయకులు చాల పట్టు కలిగి ఉంటారు.

'దైవిక స్వభావం' లో ఎదుగుదలకు, 'విశ్వాస్యత' ప్రతీ క్రైస్తవులకు అవసరమైనది. 'కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును వేయితరములవరకు కృపచూపువాడును నమ్మతగిన దేవుడు ననియు, తన్ను ద్వేషించువారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపచేయుటకు వానికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను.' ద్వితియోపదేశకాండము 7:9. వ్యాపార ప్రపంచంలో దీనిని 'స్థిరత్వం' అని పిలుస్తారు. ఇది 'నేను ఏమి ఆచరిస్తానో, అదే భోదిస్తాను' అనే ఆలోచన నుండి వచ్చింది మరియు ఇందులో అస్థిరత్వం వుండదు. నాయకత్వం లో ఉన్న వ్యక్తి తాను ఏమి చెప్తాడో దానిని తన క్రియల్లో మరియు ప్రవర్తనలో చూపించకపోతే, దానికన్నా వైఫల్యం మరొకటి లేదు. Liberal Democrats (ప్రధాన మంత్రి గా కూడా ఉన్న వ్యక్తి) నాయకుడు వచ్చే ఎన్నికలలో దెబ్బతినడం కాయం అని అందరి అభిప్రాయం. ఎందుకు? విద్యార్థుల ఫీజు రాయితీ చేస్తామని 5 సంవత్సరాల క్రితం వాగ్దానం చేసినా తన మాట

నిలబెట్టుకోలేదు. అప్పటి నుండి పోగొట్టుకున్న 'విశ్వాసనీయత' తిరిగి సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

సైనిక, రాజకీయ ప్రపంచాల ఉదాహరణలను చర్చించుకున్నాం. కాని క్రైస్తవ నాయకత్వంలో ప్రమాద అవకాశాలు ఎక్కువ. ఎందుకు? మనం వెంబడించే నాయకుడు, తాను భోదించేదే చేసి చూపించారు తన మాట నిలబెట్టుకున్నారు కాబట్టి. యేసు భోధించారు ఉదాహరణకు, 'నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.'మత్తయి 5:44. సిలువపై యేసు తన పరలోకపు తండ్రి కి ఈ విధంగా ప్రార్ధించారు, 'యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి.' లూకా 23:34

సిలువపై ఉన్నతమైన సమగ్రత మరియు స్థిరత్వం, ఎటువంటి వైరుధ్యం లేకుండా ఆయన చూపించారు. అదే విధంగా, క్రైస్తవ నాయకత్వంలోని వ్యక్తి యొక్క క్రియలు తాను విశ్వసించే మరియు భోధించే నిజాయితే, విశ్వసనీయతలను చూపించేవిగా ఉండాలి.  ఇంతవరుకు, నమ్మకం యొక్క ముఖ్య గురుతులైన సరైన వైఖరి, నిజాయితి మరియు విశ్వాస్యతల ప్రాముఖ్యతలను పరిగణించుకున్నం.

క్రైస్తవ నాయకత్వంలో, ఇతరులు నిన్ను నమ్మగలగడమే నీ అంతరంగ స్వభావం. John Maxwell వ్రాస్తూ, 'సరైన స్వభావమే, నమ్మకం సాధ్యమయ్యేలా చేస్తుంది. మరియు నమ్మకం, నాయకత్వాన్ని సాధ్యమయ్యేలా చేస్తుంది, ఆ వ్యక్తి వ్యక్తిగత మతపరమైన నమ్మకాలు ఎలా ఉన్న, అందరు అతనిని నమ్ముతారు (Billy Graham ). ఎందుకు? ఎందుకంటే అతను అర్ధ శతాబ్దం కంటే ఎక్కువ కాలం మంచి ఉన్నతమైన స్వభావాన్ని మాదిరిగా చూపించారు. ప్రతి రోజు తన విలువల ప్రకారం జీవించారు. ఏదైనా మాట ఇస్తే తప్పకుండ నేరవేర్చువారు మరియు దానికోసం ఎంత దూరమైనా వెళ్ళడం తన సమగ్రతను సూచిస్తుంది.

J .R . Miller గమనించి వ్రాస్తూ, 'ప్రలాపించే వారితో సమాధి నుండి తిరిగి నడిచేది మరియు సమాధిచేయబడటానికి తిరస్కరించేది ఆ వ్యక్తి యొక్క స్వభావం మాత్రమే. ఇది నిజం. ఒక వ్యక్తి ఎటువంటి వాడో, అదే అతన్ని జీవింపజేస్తుంది. దానిని ఎప్పటికి సమాధి చేయలేము'. అని చెప్పారు.

ప్రారంభ పరిచయంలో, 'దైవిక స్వభావం' గురించి మనం చర్చించుకున్నాం కదా, అందులో నమ్మకమనేది ముఖ్య మూలరాయి, ఎందుకంటే ఈ లోక పోలిక వలే అది నాయకత్వాన్ని సమర్ధవంతంగా అమలు చేయులాగున సహాయపడుతుంది, అయినప్పటికీ తరువాత మూలరాయి విరుద్ధ సంస్కృతి. ఇది నాయకత్వాన్ని గురించి ఈ లోకం ఎలా ఆలోచిస్తుందో  దానికి వ్యతిరేకమైనది. క్రైస్తవ నాయకులు ఎంత బలహీనమైన వారో గుర్తించడమే 'దైవిక స్వభావం' లో ఒక భాగం. అయినప్పటికీ మన బలహీనతల్లోనే, అసాధారణమైన శక్తి ఉన్నది. దీన్ని అర్ధం చేసుకోవడానికి 2 కొరింథీయులకు 12:1-10 సహాయపడుతుంది.

అపోస్తులుల పౌలు మొదటి వచనంలో మనలను అతిశయించుమని ప్రోత్సాహిస్తున్నారా? కాదు. దీనిలో సాంస్కృతిక వ్యత్యాసాలు ఉన్నాయి. పాశ్చాత్య విలువల ప్రకారం, క్రైస్తవ విలువలను పరిగణలోనికి తీసుకుంటే అతిశయించుట అనేది అనాగరికత మరియు అమర్యాద వంటిది. కాని పౌలు రోజుల్లో, ఇది వ్యతిరేకమైనది. ఎందుకంటే, సాంస్కృతికంగా అతిశయించడం చాల ప్రోత్సాహించేవారు. ఎందుకు? గ్రీకు-రోమన్ ప్రపంచంలో మరణం తరువాత జీవితం గురించిన నిరీక్షణ వారికి తెలీదు. వారికి తెలిసి ఇప్పుడు జీవించే జీవితమే జీవితము. కనుక వారి ఆచారం ప్రకారం, ఈ జీవితంలోనే గౌరవ, ప్రతిష్టలు సంపాదించి వారు సాధించిన ఆ విజయాలను బట్టి అతిశయించాలి.

మొదటి శతాబ్దపు రోమన్ సామ్రాజ్య పౌరులు ఆ విధంగా చేసేవారు. ఇది ఒక సాంఘిక సాంప్రదాయం కనుక ఎటువంటి ఇబ్బంది లేకుండా పాటించేవారు. కనుక సైనికులు వారు చేసే సాహసకృత్యాలను బట్టి అతిశయించేవారు మరియు రాజకీయ నాయకులు వారు సాధించిన విజయాలనుబట్టి అతిశయించే వారు. అవన్నీ స్మారక చిహ్నాలుగా లేక ప్రజా భవనాలపై అమర్చబడి లేక పురాణ కధనాలుగా చెప్పబడుతుంటాయి. మత సంబంధమైన అతిశయాలు యూదులలో కూడా సర్వసాధారణం. ఉదాహరణ: ఆలయంలోని పరిసయ్యుడు.

ఈ పత్రికలో పౌలు ప్రత్యర్థులు (అసత్య నాయకులు) వారు సంపాదించిన ప్రమాణ పత్రాలను కొరింథీలోని సంఘానికి చూపించి, పౌలు కంటే వారు ఎంత పై స్థాయిలో వున్నారో ప్రదర్శించారు అనిపిస్తుంది. కనుక అతిశయించడం తప్ప వేరే అవకాశం పౌలుకు అప్పుడు లేదు. కాని అది వ్యత్యాసమైనది. దీని నుండే బలహీనతలలో, నిజమైన క్రైస్తవ నాయకులు వారి పరిమితులు, సమస్యలు, హానులకు లోనయ్యే అవకాశాలు గుర్తించి దేవునిపై ఆధారపడి, 'దైవిక స్వభావాన్ని' ప్రతిబంబిస్తారు.

11 వ అధ్యాయంలో, యూదా వంశమునకు చెందుటను బట్టి మాత్రమే పౌలు తన విమర్శకులకు సరితూగ వలెనని ఆశించెను. ఎందుకంటే పౌలు అన్ని విషయాల్లో పూర్తి యూదుడైనప్పటికీ యేసుప్రభువునే మెస్సయ్యగా విశ్వసించెను.

ఇంకా మిగతా అన్ని విషయాలలో, పౌలు దేనిని బట్టి అతిశయించెను? గొప్ప విజయాలను సాధించుట యందు అతిశయించారా? కాదు. వాటినిబట్టి అతను అతిశయించ లేదు. దానికి వ్యతిరేకమైన వాటిని బట్టి అతిశయించెను. 11వ అధ్యాయంలో చూస్తే పౌలు కష్టము, వేదన, చేరసాలపాలు అవ్వడం, కొరడా దెబ్బలు, బెదిరింపులను బట్టి అతిశయించెను. ఇక్కడ ఏమి జరిగిందంటే అతిశయించే సాంప్రదాయాన్ని సాహిత్యపరంగా పౌలు చేసెను కాని దానికి వ్యతిరేకంగా, బలహీనతలు, అవివేకం, నిరాశ, ఓటమి లాంటి వాటి యందు అతిశయించెను.

ముట్టడి చేయబడిన పట్టణపు గోడ మీద చేరుకొనుట రోమ సైనికుడికి ఒక గొప్ప ఘనకార్యంగా పరిగణించేవారు. కాని పౌలు క్రీస్తును గురించిన విషయములో వెర్రివానివలే తనను తాను దీనుని వలే తగ్గించుకోనుటే తనకు హెచ్చు అనుకొనెను (2 కొరింథీయులకు 11:32,33)

పౌలు యొక్క ప్రత్యర్థులు, గొప్ప అపోస్తులులు అని అతిశయించారు. వారు నూతన విశ్వాసులను వారి స్వలాభం కోసం వినియోగించారు. కాని పౌలు క్రీస్తు దాసునిగా ఉండుటను బట్టి అతిశయించారు. నిజానికి ఇతరులకు సేవ

చేయుటకు తన్ను తాను సిలువ వేయబడునంతగా తగ్గించుకున్న క్రీస్తును పోలి నడుచుకున్నాడు. సిలువ యొక్క వార్తనే పౌలు తనకు అలవరుచుకొని, తన సేవా పరిచర్యలో దానికి వ్యక్త పరుస్తూ, క్రీస్తు యొక్క సువార్తను బోధించెను.

ఈ విషయము చాలా స్పష్టమైనది. సంఘంలో ఒకరి యొక్క స్థాయినిబట్టి, వారికున్న వరాలను బట్టి, వారి అహంభావాన్ని పెంచుకొనుటకు ప్రసంశలను తయారుచేసుకొనుట చాలా సులభమైనది లేక నేర్పుగా, ప్రజలను నీ మీదే ఒక చంక కర్రగా పూర్తిగా ఆధారపడేలా ప్రోత్సాహించవచ్చు.

తనకున్న అధికారాన్ని బట్టి నాయకుడు పాడైపోయే ప్రమాదం ఉంది, తను వెళ్ళే మార్గంలోనే అందరూ నడవాలని వక్కాణించవచ్చు. జీవితంలో అధికారం ఉన్న ఎన్నో పాత్రలు ఉన్నాయి. ఉదాహరణ: తల్లిదండ్రులు, యజమాని, వ్యాపార అధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు మరెన్నో. వీరు అధికార దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. కనుక ఎప్పుడూ జాగ్రత్తపడాలి. అలాగని ప్రతీ క్రైస్తవుడు తనకివ్వబడిన అధికారాన్ని ఉపయోగించడంలో వెనుదిరుగకూడదు, కాని న్యాయమైన యదార్ధత వాతావరణాన్ని కల్పిస్తూ, క్రీస్తువలే దీనమైన దాసుడుగా, అపోస్తులుడుగా ఉండాలి.

అపోస్తులుల పౌలు క్రైస్తవ నాయకులు ఎంతో బలహీనులు అని చెప్తూ, తాను ఎంత కఠినమైన పరీక్షలను ఎదుర్కొన్నారో వివరించారు. తనకి దేవునిచే ఇవ్వబడిన ఉన్నతమైన దర్శనాలు, ప్రత్యక్షతలను బట్టి కాక, తన బలహీనతలయందే  పౌలు అతిశయించెను. మనకి తెలిసిన ప్రసిద్ధమైన వచనం ఒకటి 'శరీరంలో ఒక ముళ్ళు లేక ప్రక్కలో ఒక ముళ్ళు (2 కొరింథీయులకు 12:7). ముళ్ళు అనగా ఏమిటి? గ్రీకులో దీనిని skolops అని పిలుస్తారు. దాని భావం నేలకు కొట్టబడిన 'మేకైనా' కావచ్చు లేక నిరంతరం చిరాకు పరిచే ఒక 'పుడక' (లేక ముళ్ళు) అయినా కావచ్చు. రెండు భాగాలకు ఈ మాట వర్తిస్తుంది. దీని భావం ఏమిటంటే,ఇది శరీరంలో గుచ్చ బడి ఉన్న ఒక పదునైన నొప్పి పుట్టించేది. ఇది తీసివేయుట దైవ చిత్తం కాదు. ఇది ఉండటం వల్ల ఇహలోక ఆనందాలలో పౌలును ఉండనీయకుండా కుంటిపరుచుట మరియు తన  లోకానుసారమైన శక్తి సామర్ధ్యాలు అన్నీ ఎండిపోయి నిష్ఫలమైపోయేలా చేస్తుంది.

ముళ్ళు అనగా ఏమి? అది ఒక హింస, లేక ఒక రకమైన కామాతురమైన పరీక్ష లేక మాటల్లో, చూపులో లోపం కలిగి ఉండటమా లేక ఒక విధమైన మూర్చా? క్రొత్త నిబంధనలో వీటి గురించిన కొన్ని సూచనలు ఇవ్వబడ్డాయి. దీని భావం ఏమిటంటే పౌలుకు ఏదో ఒకటి నొప్పి కలిగించేది తనలో కనీసం కొంతకాలం వరుకు ఉన్నది.

గేత్సమనే తోటలో యేసు ప్రభువు ప్రార్ధన చేసినట్లు, పౌలు మూడుసార్లు (8వ వచనంలో) ప్రార్ధన చేసినా ప్రయోజనం కలుగలేదు. దేవునిచే ఉంచబడిన 'ముళ్ళు', పౌలు తాను ఆత్మీయంగా చాలా ఉన్నతమైన వ్యక్తి అని తన గురించి తాను అతిశాయించకుండా ఉండటానికి ఉపయోగపడింది మరియు తనకు అసాధారణమైన ప్రత్యక్షతలు వెల్లడైనప్పటికి, ఆ ముళ్ళు మానవ మరణం మరియు బలహీనతలు అనే వాస్తవాలను గుర్తుంచుకునేలా

సహాయపడింది. అది పౌలును దేవునికి దగ్గరగా హత్తుకునేలాగ మరియు దేవునిపై విశ్వాసం, నమ్మకం ఉంచేలా సహాయపడింది.

పౌలు ఎడతెగని ప్రార్ధనలకు జవాబుగా ప్రభువు పౌలుతో మాట్లాడుతూ ఈ విధంగా చెప్పెను. అది గ్రీకులో 'నా కృప నీకు చాలును, నీ బలహీనతల్లో నా శక్తి పరిపూర్ణమైనది' అని వున్నది. ఇది ఎప్పటికైనా నిలిచిపోయే అంతిమ ప్రత్యక్షత. అప్పటినుండి గతం నుండి ఉన్న ముల్లును తొలగించుమని ప్రార్ధన చేయడం ఆపేసాడు. ఆ ముళ్ళు తనతోనే ఇంకా ఉన్న, దేవుని జవాబు తన చెవుల్లో మ్రోగుతూనే ఉంది.

క్రీస్తులో ఉన్న శక్తి, బలహీనతలలో శక్తి. ఇలాంటి బలహీనతలే ఉన్నప్పటికీ, పౌలు పరిచర్య దేవుని శక్తి వలనే సాధ్యమైంది (2 కొరింథీయులకు 4:7). మానవ జీవితాలలో ఉన్న మానవ బలహీనతలలోనే, దేవుని కృప, శక్తి దాగి ఉంది.

మన ప్రస్తుత జీవనంలో (నాయకులతో కలిపి) మన వ్యక్తిత్వాలల్లో ఉన్న రుగ్మతలతో బాధపడుతున్నప్పటికీ, ప్రార్ధన, సలహాలతో వాటిని తక్కువ చేసుకోవచ్చు, కాని అన్నిసార్లు అవి తొలగించబడవు. ప్రస్తుత జీవితాలలో చాలామంది శారీరిక బలహీనతలతో, మానసిక బలహీనతలతో, వ్యాధులతో బాధపడుతుంటారు కాని విజ్ఞాపనతో కాని, మందులతో కాని వాటిని జయించలేరు. ఈ నొప్పితో, బాధలతో ఉన్న పరిస్థితులలో ఉన్న క్రైస్తవుడు ఏమి చేయాలి? పౌలు చేసినట్టు, ఆ వ్యక్తి కుడా వీటినుండి విడిపించమని ప్రార్ధన చేయాలి. దేవుడు ఆ వ్యక్తిని విడిపిస్తూనే ఉన్నప్పటికీ, ఆ విడుదల అసంపూర్నమైనదే అని గుర్తుపెట్టుకోవాలి. అలా గుర్తుపెట్టుకోక పోతే అప్పుడు ఎం జరుగుతుంది? మన జీవితాలు నీరశించి, స్వీయజాలితో తినివేయబడటం చూస్తాం.

పౌలు పత్రికలు శక్తివంతమైనవి అయినప్పటికీ, వాస్తవంగా అతను చాలా బలహీనుడు. ఇది కల్పితం కాదు. వాస్తవం ఏమిటంటే, సాధారణంగా బలహీనతే క్రీస్తు దాసుని గుర్తు, తాను దైవిక స్వభావం కలిగినవాడు, దేవుని సువార్త ద్వారా ఇతరులకు సేవ చేస్తూ, అలసిన ఎముకలు, అంగం కలిగినవాడు.

**సారాంశం**: నిజాయితీతో మరియు విశ్వాసంతో కూడిన నమ్మకత్వము ద్వారా క్రీస్తు యొక్క స్వభావమును వెల్లడించుటయే క్రైస్తవ నాయకత్వంలో అతిముఖ్యమైన అంశం. దీనితో బాటు మన బలహీనతలు దేవునికి సమర్పించాలి. అప్పుడే దేవుడు తన శక్తిలో పనిచేయడం మొదలుబెడతారు. దీనిలో నేర్చుకోవాల్సింది ఇంకా ఎంతో ఉంది, వచ్చే వారం దానిని చూద్దాం.